## ఏళ్ల తరువాత పున:ప్రారంభమవుతున్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ

### - సిమెంట్‌నగర్ కార్మికులకు పూర్వవైభవం వచ్చేనా

**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** దేశంలోనే ఓ ప్రత్యేకతను సంతరించుకున్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ గత కొన్నేళ్లుగా మూతపడి నేడు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో సిమెంట్‌నగర్ కార్మికులకు పూర్వవైభవం వచ్చేనా అని ఆశాభావం వ్యక్తమవుతుంది. సాధారణ ఎన్నికలకు ముందు మూతపడిన సిమెంట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నాటి ఎన్నికల ప్రచారంలో సిమెంట్‌నగర్ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఎట్టకేలకు మూడున్నర సంవత్సరాల తరువాత సిమెంట్ ఫ్యాక్టరీ పున:ప్రారంభ ం కానుండడంతో ఇన్ని రోజులు ఉపాధిలేక ఆకలి కేకలతో నలిగిన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు, సిమెంట్‌నగర్ ప్రజలు కొండంత ఆశగా ఎదురు చూస్తు న్నారు. అయితే ఇప్పటి వరకు స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని పున:ప్రారంభం తరువాతనైనా తమ కష్టాలకు తెరపడి ఉపాధి పుష్కలంగా దొరుకుతుందని పలువురు కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఫ్యాక్టరీ పున:ప్రారంభం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నీటి గుండంలో పడి యువకుడు మృతి

### - ఆలస్యంగా వెలుగుచూసిన వైనం - అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని నీటి గుండంలో ఆర్‌ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఈడిగ రామసుబ్బయ్య(27)అనే యువకుడు మృతదేహం శనివారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రంగాపురం గ్రామానికి చెందిన ఈడిగ సరస్వతి కుమారుడైన రామసుబ్బయ్య ఆలయంలోని టెంకాయల విక్రయదారుని వద్ద పనిచేసేవాడు. ఈనెల 9వ తేది నుండి రామసుబ్బయ్య ఇంటికి రాలేదని తల్లి సరస్వతి టెంకాయల వ్యాపారి, బంధువులతో కలిసి ఆచూకీ కోసం ఆరా తీసినా తెలియలేదని శనివారం ఉదయం భక్తులు గుండంలో మృతదేహం ఉందని ఈవోకు సమాచారం ఇవ్వడంతో ఈవో ఇచ్చిన సమాచారం మేరకు తమ కుమారుడి మృతదేహమేనని గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొందని హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలలో శవపరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అయితే మృతుని ముఖంతోపాటు శరీరం పై గాయాలు ఉండడంతో తమకు అనుమానం ఉందని బంధువులు ఆరోపిస్తున్నారు. విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పాదయాత్ర భక్తులకు అన్నదానం ఏర్పాటు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో మహీంద్ర షోరూం వద్ద దాతల సాయంతో శ్రీశైలంకు వెళ్లే పాదయాత్ర భక్తులకు దాతల సాయంతో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అన్నదానం నిర్వహిస్తామని దాతలు తెలిపారు. శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు అల్కూరుమఠం మహర్షి విజయ్‌కుమార్ తెలిపారు.. తొమ్మిది సంవత్సరాలుగా మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని, ఆదోని చుట్టుపక్కల ప్రాంతాల వారు, పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్లే భక్తులకు అన్నదానం చేపడుతున్నట్లు చెప్పారు. ఆదివారంరోజు హాలహర్వి మండలం జంగమరహొసల్లి పీఠాధిపతి అజాతశంభులింగ శివాచార్యస్వామివారు అన్నదాన సత్రానికి విచ్చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని కోరారు.

## అరాచక పాలనకు స్వస్తి పలకండి

**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వైఎస్సార్‌సీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని టీడీపీ మండల ఉపాధ్యక్షులు బుక్కాపురం లక్ష్మన్న, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్, మునీశ్వరరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె నందు మునీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలపాలిట ప్రభుత్వం శాపంగా మారిందని వారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి నిత్యవసర వస్తువుల ధరలను అమాంతంగా పెంచి వందల రూపాయలు లాగేసుకుంటున్నారని వారన్నారు. కేవలం వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మాత్రమే ప్రభుత్వం పనిచేస్తుందని వారు ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని వారు కోరారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంపిణీ చేసి రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపీ అధ్యక్షులు మాధవ్, కానాల అంజిల, భరత సింహారెడ్డి, బీసీసెల్ మండల ఉపాధ్యక్షులు గుడిసె మద్దిలేటి, నల్లారెడ్డి, బుక్కాపురం ఎర్రమల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భజన పోటీల్లో మొదటి విజేత హాలిగేర

**ఆస్పరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ పంచముఖీ గాయత్రీమాత 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన భజన పోటీల్లో మొదటి విజేతగా హాలిగేర భజన బృందం నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం రాత్రి ఈ భజన పోటీలకు 5బృందాలు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో హాలిగేర ఆంజనేయస్వామి భజన మండలి వారు రూ.10వేలు, రెండోస్థానంలో తురవగల్లు సీతారామ భజన మండలి వారు రూ.8వేలు, మూడో స్థానంలో విరుపాపురం మారుతి భజన మండలి వారు రూ.6వేలు, నాల్గో స్థానంలో బనవనూరు సుంకులా పరమేశ్వరి భజన మండలి వారు రూ.4వేలు, ఐదో స్థానంలో పుప్పాలదొడ్డి గిడ్డాంజనేయస్వామి భజన మండలి వారు రూ.2వేలు గెలుచుకున్నారు. నగదును దాతలు విజేతలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంపైర్లు ఈశ్వరయ్య, శ్రీనివాసరావు, రాఘవేంద్ర ఆచారి, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పురుషోత్తమ్‌రెడ్డి, లాయర్ మాధవకృష్ణ, ముత్యాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భీమలింగారెడ్డి, గుర్రప్ప, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత

**ఆదోని రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రత మనందరి భాద్యత అని వైసిపి నాయకుడు అల్లమ్మ గారిఇ పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మ సరళమ్మ ఆద్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల చేత గ్రామంలో కాలువల్లో పూడికను తీసిచెత్తాచెదారం తొలగించడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్దే తమ ధ్యేయమన్నారు.

## ఎమ్మెల్సీ కోడ్ ఎన్నికల దృష్ట్యా స్పందన రద్దు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఈనెల 13వ తేది సోమవారం జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల విభాగం స్పందన కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా అంతటా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదుదారలందరు ఈవిషయాన్ని గమనించాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వ్యయప్రయాసాలకు వచ్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆయన ఫిర్యాదుదారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక ్కరు ఈవిషయాన్ని గమనించాలని ఆయన పేర్కొన్నారు.

## శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శివదీక్ష మాలాధారులు శనివారం శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పట్టణంలోని భానుముక్కలో గల వీరభద్రస్వామి దేవాలయం నుండి ఇరుముడి ఎత్తుకుని నేలమఠం వరకు పాదయాత్రగా వెళ్లారు. అక్కడి నుండి తమ తమ వాహనాల్లో ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చేరుకుని అక్కడ నుండి కాలినడకను శ్రీశైలానికి చేరుకుని శ్రీ మల్లికార్జునభ్రమరాంబికాదేవిలను దర్శంచుకోనున్నారు.

## శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**(మొదటి పేజీ తరువాయి)** ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రికరిస్తారు. దినికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీదా కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్దం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షంలో పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే భేరీపూజ కూడా నిర్వహించబడింది. ఈ భేరీపూజలో డోలు వాధ్యానికి పూజదికాలు జరిగాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల అలాపనతో ఆయా దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసారు. ధ్వజస్తంభం మీదా ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గుణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్దతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత ్సవ సమయంలో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

## భూకంప బాధితులకు అల్లా మనోధైర్యాన్ని ఇవ్వాలి..!

### :- మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన నథాడ్ ఇస్మాయిల్

**ఆదోని, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** భూకంప బాధితులకు అల్లా మనోధైర్యాన్ని ఇవ్వాలని ఇమామ్ కాసీం మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. టర్కీ భూకంప భాదితులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఇమామ్ కాసీం మస్జిద్‌లో నథాడ్ ఇస్మాయిల్‌తో పాటు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టర్కీలో భూకంపం వచ్చి ఇల్లు నేలకూలి అనేకమంది ప్రాణాలు పోయాయని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. భూకంపం నుండి టర్కీ, సిరియా దేశాలు త్వరగా కోలుకోవాలని అల్లాహ్‌ను కోరారు. అలాగే దేశంలో కూడా ప్రతి రాజకీయ నాయకుడు, అధికారులు మంచి గుణం కలిగి ఉంటే ఆ భగవంతుడు చల్లగా చూస్తాడని కావున ఎవ్వరు కూడా అన్యాయానికి పాల్పడవద్దని హితవుపలికారు.

## వైకాపా అవినీతి పాలనను తరమికొడుదాం



**వెలుగోడు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెరిగిపోతున్న వైకాపా అవినీతిపాలనను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మండల తెలుగుదేశంపార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వెలుగోడు పట్టణంలోని షేర్ తాజ్ నగర్‌లో ఇదేంఖర్మ కార్యక్రమం జరిగింది. ప్రజలనుకలిసిన తెదేపా నాయకులు వైయస్‌ఆర్ కా ంగ్రెస్‌పారీ ్ట చేస్తన్న ప్రజలకు వివరించారు. నిత్యవసర ధరలు అకాశాన్ని అంటడంతో ప్రజల జీవనం కష్టతరంగా మారిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశంపార్టీని గెలిపించుకొందామని తెదేపా నాయకులు ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మోమిన్ రసూల్, టైలర్ సయ్యద్, డా॥ జాకీర్‌వుసేన్, గౌండా రఫిక్ మాలిక్ అహ్మద్, హమిద్‌ఖాన్, వేశేన్, మాజి ఎంపిటిసి ఖుద్దూస్, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లీం సోదరులు

### - పాములపాడులో శివస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముస్లీం మైనార్టీ కమిటి



**పాములపాడుటౌన్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** మండల కేంద్రమ పాములపాడులోని శివాలయం వద్ద పాములపాడు గ్రామ ముస్లీం కమిటి సభ్యులు శివస్వాముకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సోదరభావాన్ని చాటుకొన్నారు. ముస్లీం మైనార్టీ కమిటి సభ్యులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కులమతాలను వేరు చేసి భారతీయులుగా ఉండాలని వారుపిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ కమిటిసభ్యులు చాంద్‌బాష, ఖాసీం సాహేబ్, నబిసా, అవాజ్‌కమిటిసభ్యులు మహబూబ్‌బాష, గఫూర్, రషీద్, ఇస్మాయిల్, నన్నెసా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ వర్ధంతి

**పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** బిజెపి వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త, అంతోద్య సూర్పు ప్రధాన పండిట్ దీన్ దయాల్ వర్ధంతి శనివారం బిజెపి పార్టీ 74వ బూత్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రెసిడెంట్ కొత్తపల్లి శంకరయ్య ఆచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండి మల్లికార్జున, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ భాస్కర్, కిసాన్ మోర్చ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిసి రంగన్న, ఉపాధ్యక్షుడు పులికొండ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కేజీఆర్ కళాశాల నందు ఇంటర్మిడియేట్ ఫేర్‌వెల్ డే కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సదాశివమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ కె.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం 2022 మార్చిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు రామచంద్రారెడ్డి అందజేశారు. అలాగే విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. అలాగే విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన తెలిపారు. అలాగే తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రేగడి రామకృష్ణారెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గృహసారథులు ప్రజలకు తెలియజేయాలి

**(మొదటి పేజీ తరువాయి)** చేయలేకపోయారని టీడీపీ పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడిని అడగాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. పట్టణంలోని పేదలకు ఉచితంగా ప్రభుత్వ ఇంటి స్థలాలు ఇవ్వాలని చూస్తే ఎక్కడ కాటసాని రామిరెడ్డికి మంచి పేరు వస్తుందోనని కోర్టుకు వెళ్లి ఇంటి స్థలాలు రాకుండా అడ్డుపడింది వాస్తవం కాదా అని టీడీపీ నాయకులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అయితే పేదలకు పట్టాలు తొందరలోనే పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఎస్సార్బీసీ కాలువ నుండి జీఎం టాకీస్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందేనని అయితే పెట్రోల్‌బంకు కూడలి వద్ద కొందరు షాపు యజమానులు స్వచ్ఛందంగా రోడ్డుకు ఎంత అవసరమో అంత వరకు వారే షాపులను తొలగించుకుంటున్నారని ఇది హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో 30 పడకల నుండి 100పడకల ఆసుప్రతి స్థాయిని పెంచడం జరిగిందని అలాగే ఎంపిడివో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, సచివాలయ కార్యాలయాల నూతన భవనాలను ప్రారభించడం జరిగిందని ఆయన తెలియజేశారు. బైపాస్ రోడ్డుకు రూ.60కోట్ల నిధులు మంజూరైయ్యాయని అలాగే నూతన షాదిఖానా భవనానికి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. 2014ఎన్నికల్లో అబద్ధపు హామీలతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారని ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏమి చేయలేకపోయారని 2019 ఎన్నికల సమయంలో మహిళలకు పసుపు, కుంకుమ పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయడంతో ప్రజలు ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని 25 సచివాలయాలకు 75 మంది కన్వీనర్లు, 590మంది వలంటీర్లు, 1180 మంది గృహసారథులు నియమించినట్లు తెలిపారు. కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేసి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు, వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డిలు మాట్లాడుతూ ప్యాపిలి మండలం నుండి గార్లదిన్నె నుండి బనగానపల్లె వరకు పీఆర్ రోడ్లు రెండు నెలల్లోనే పూర్తిచేశామని అలాగే మండలంలోని గ్రామాల్లో తారురోడ్లు వేశామని వారు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో పోటీ పడాలే తప్ప వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని వారు టీడీపీ నాయకులకు హితవు పలికారు. అంతేకాకుండా పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వితంతువులకు పెన్షన్‌ను పెంచి ప్రతినెల 1వ తేదిన వారి ఇంటి ముంగిటే పింఛన్లు అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, ఎంపిపి మానసవీణ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, బనగానపల్లె సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, కోఆప్షన్‌మెంబర్ అనిల్, రాష్ట్ర కుర్ణి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి, ఫయాజ్, పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద ్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, తులసిరెడ్డి, మహబూబ్ వలి, కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, అశోక్ కుమార్‌రెడి ్డ, ఈశ్వర్‌నాయక్, తాహీల్, సన్నల జనార్ధన్‌రెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, మెటికెల నారాయణ, కొట్టె రవి, జిల్లెల్ల శివరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సాధనగిరి నాగార్జునరెడ్డి, నర్ల మదన్‌మోహన్‌రెడ్డి, సుంకరి సుధాకర్, ఎస్.శివారెడ్డి, కిషోర్, కె.వి.సుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, గాలి హనుమంతురెడ్డి, వంగల సురేష్‌కుమార్‌రెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, వెంకటపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి, జగదీశ్వరరెడ్డి, చిన్నస్వామి, చెన్నపురెడ్డి, వైసీపీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీనే రాజ మార్గం దానికి మంచినది మరోకటి లేదు - జర్జి



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఈ చరాచర సృష్టిలో బద్ద శుత్రులుగా ఉంటున్న మూగ జీవులు కూడ నేడు అన్ని మరచి ఒక దానికి నీడలో మరోకటి నిద్రిస్తున్నాయి .అలాంటిది నోరుండి మనుషులుగా జన్మించిన మనము చనిక అవేషముతో వివాదాలు పెట్టుకుని పచ్చని పల్లెల్లో పసిడి పంటలకు బదులుగా విద్వేశాలు పెంచుకోవడము మాని ఒక్క నిమిషము అలోచిస్తే మంచిదని అదే రాజీనే రాజమార్గము దానికి మంచినది మరోకటి లేదని జూనియర్ సివిల్ జర్జి అబ్దుల్ రహామాన్ చెప్పారు. శనివారము నేషనల్ మోగా లోక్‌అదాలత్ కార్యక్రమం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు అవరణములో జర్జి అబ్దుల్ రహామాన్ నిర్వహించారు. ఇందులో యంపి భరణము కేసు ఒకటి, క్రిమినల్ (అడ్డిమన్) కేసులు 21 గాను రూ 290500వసూలు అలాగ డ్రంక్అ ండ్‌డ్రైవ్, జూదము, ఇలాంటి కేసలు 222 కాగా వాటిని జరిమాన రూపములో 246090అలాగే ఐపిసి 35కేసులకు పరిస్కారము చూపారు మొత ్తం 281గాను 536590 జరిమాన విదించారు. ఈ సందర్భముగా జర్జి మాట్లాడుత పచ్చని పల్లెలను ప్రశాంత ముగా ఉంచడానికి ప్రతి ఒక్కరు వివాదాల జోలిక వెల్లకుండా ఒక్క క్షణ ం అలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అద్యక్షులు అరికట్ల మల్లికార్జునరెడ్డి సీనియర్ లాయరు జియల్ నరసింహులు, జూనియర్లు ఓబులేసు తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్‌అండ్ డ్రైవ్ కేసు జైలు శిక్ష



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మద్య సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడ్డ ఇద్దరికి సూనియన్ సివిల్ జర్జి జైలు శిక్ష విదించినట్లు సంజామల యస్ఐ ప్రతాప్ చెప్పారు. సంజామల పోలీసు స్టేషన్ పరిదిలో డ్రంక్ అండ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి కోర్టులో హాజరు పరచగా కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జరి ్జ అబ్దుల్ రహామాన్ 8 రోజులు జైలు శిక్షతో పాటు రూ 2000జరిమానా విదించారని యస్ఐ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

## నాయకత్వ లక్షణాలపై శిక్షణకు ఎంపిక



**గడివేముల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త ;** ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు నాయకత్వ లక్షణాలపై ఇండియనన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్‌లో ఐదు రోజుల శిక్షణ ఇచ్చారు. శిక్షణకు నంద్యాల జిల్లా గడివేముల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జక్కం శైలజను ఎంపిక చేశారు. ఆమె ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శిక్షణ పొందారు. నిర్వాహకుల నుంచి శిక్షణ పొందిన ధృవ పత్రాన్ని అందుకున్నారు. శనివారంనాడు గడివేముల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్‌లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేస్తామన్నారు.

## విఅర్ఎ సమస్యలకు పరిస్కారము చూపండి

**కోవెలకుంట్ల, పి బ్రవరి 11, ప్రభాతవార్త :** విఅర్ఎల సమస్యలకు ఒక పరిస్కార మార్గము చూపాలని ప్రభుత్వం సలమాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి విఅర్ఎల సంఘం అద్యక్షులు కోడూరు సత్యరాజు కోరారు. విజయవాడలో విఅర్ఎల సంఘం అద్యక్షులు కోడూరు సత్యరాజు ప్రభుత్వం సలమాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి వినతి సమర్పించారు. నాల్గు సంవత్సరాల నుండి విఅర్ఎల సమస్యలకు పరిస్కారము చూపుతామని అంటున్నారు కాని ఒక్క కొలిక్కి రాలేదని చెప్పారు. కావున రాష్ట్రంఓల ఎంతో మందికి సమస్యలకు పరిసా ్కరము చూపుతున్నారు అందులో మాకు న్యాయం చేయించాలని కోరారు.

## పండితదీన్ దయాల్ నివాల్లు అర్పించిన బిజేపి యువమోర్చ నాయకులు

**కోవెలకుంట్ల, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** పట్టణంలోని బూత్ నెంబరు 234లో బూత్ అద్యక్షులు ఓబిసిమోర్చ జిల్లా ప్రదానకార్యదర్శి మందులు సీతారామయ్య పండిత్‌దీన్ దయాల్‌కు నివాల్లు అర్పించారు. శనివారము కోవెలకుంట్ల పట్టణంలోని సీతీరామ నగరులో పండిత దీన్ దయాల్ చిత్రపటానికి బిజేపి యువ మోర్చ జిల్లా వేణుగోపాల్ యాదవ్, ఓబిసి మోర్చా పదానకార్యదర్శి మందుల సీతారామయ్య నేతృత్వంలో ఘనంగా నివాల్లు అర్పించారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ రాష్ట్రీ స్వయంయసేవక్ సంఘ్‌మాజీ అద్యక్షులుజాతీయ జనతా పార్టి హైందవరాష్ట్ర సిద్దా ంత కర్త బారత దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులుపండితదీన్ దయాల్ అన్నారు. 1916సెప్టెంబరు 25తేదిన ఉత్తరప్రదేశ్‌లోని మదుర దగ్గర నగాఇ్ల చంద్రబాన్ అనే గ్రామాంలో జన్మిచాడు1952లోబారతీయ జనసంఘంలో చేరి ఉపాద్యాక్షులుగా నియమితులు అయ్యారని చెప్పారు. 1967లో జనసంఘ అద్యక్ష పదవి చేసట్టే వరకు అ పదవిలో కొనసాగారని చెప్పారు.

## లోక్‌అదాలత్‌లో 216 కేసులు పరిష్కారం - జడ్జి కిషోర్ కుమార్

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం బనగానపల్లె కోర్టు నందు 216 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా 67క్రిమినల్ కేసులు, రెండు మనీ సివిల్ దావాలు, మూడు సివిల్ ట్రైల్ కేసులు, ఒకటి చెక్ బౌన్స్ కేసు, 6 ప్రీలిటిగేషన్‌కేసులు, 134 సమ్మరీ ట్రైల్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఇందులో సమ్మరీ ట్రైల్ కేసులకు రూ.56,700జరిమానా, అలాగే సివిల్ దావాలకు సంబంధించి రూ.1,91,000 దావా పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు. అలాగే చెక్‌బౌన్స్ కేసుల నందు రూ.3,65,000, పీఎల్సీ మ్యాటర్ కింద రూ.95,400లు విలువ గల కేసులు పరిష్కారమైనట్లు జడ్జి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ టి.వెంకటేశం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఆర్.జగన్నాథరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది భారతిదేవి తదితరులు పాల్గొన్నారు.

## అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి జిల్లాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు దూరం

**నంద్యాల రూరల్ , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కర్నాటకలోని భద్రావతిపై నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఉమ్మడి జిల్లాలైన కర్నూలు, నంద్యాల జిల్లాల రైతాంగానికి లక్ష ఎకరాల సాగునీరు దూరం అవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్, ఎపీ రైతు సంఘం జిల్లా కో-కన్వీనర్ సోమన్న, నాయకులు డి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్వర్యంలో ఈనెల 13 తేది నుంచి 24వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతినిధి బృందంతో కలిసి ప్రాజెక్టులను సందర్శిస్తారని తెలిపారు. ఈనెల 14 జిల్లాలోని ముచు ్చమర్రి, పోతిరెడ్డిపాడు, సిద్దేశ్వరం ప్రాజెక్టులను సిపిఐ బృందం సందర్శిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మా త్రమే అధిక నిధులు కేటాయిస్తు ముఖ్యంగా అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5300 కోట్లు కేటాయించడం శోచనీయం అన్నారు. ఈప్రాజెక్టులు పూర్తి అయితే తుంగభద్ర నుండి దిగువకు వచ్చే నీరు అగిపోతుందని దీంతో కేటాయించిన నీరు రాయలసీమకు రాక బీడుభూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కేటాయించిన వాటా కన్నా అధికంగా నీటిని వాడుకుంటూ కర్నాటక ప్రభుత్వం అల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే ప్రయత్నం కూడ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వైసీపీ విజయంలో గృహ సారధులు కీలక పాత్ర వహించాలి'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో వైఎస్‌అర్ కా ంగ్రెస్ పార్టీ విజయంలో అయా గ్రామాల్లోని గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర వహించాలని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులు మొలక రాజారెడ్డి పెర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంఓని తోళ్లమడుగు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటి కార్యక్రమంపై చర్చించారు. ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా విధులు నిర్వహించి, మన ముఖ్యమంత్రి నిర్ధేసించిన 175నియోజకవర్గాల గెలుపే లక్ష్యం పని చేయాలని అంబటి గుర్విరెడ్డి, మొలక రాజారెడ్డి పెర్కొన్నారు. అబ్దులాపురం సర్పంచ్ నారాయణరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి రామక్రిష్ణారెడ్డి, శివారెడ్డి, ఓబులరెడ్డి అయా గ్రామాలకు చెం్దఇన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బండలాగుడు
# పోటీల్లో విజేతగా ఎస్ కొత్తూరు

**దేవనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన హజరత్ దివానే మస్తాన్‌వలి స్వామి ఉరుసు సందర్భంగా శనివారం నిర్వహించిన అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలలో విజేతగా నంద్యాల జిల్లా ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన సుబ్రమణ్యేశ్వర రెడ్డి వృషభాలు 3600అడుగులు లాగి విజేతగా నిలిచాయి. బండలాగుడు పోటీలను మండల జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి భర్త లుముంబా,నిర్వాహకులు తిక్కయ్య,మస్తాన్‌బాబులు ప్రారంభించారు. అంతర్‌రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీల్లో 10జతల వృషభాలు పాల్గొన్నాయి. రసవత్తరంగా సాగిన బండలాగుడు పోటీలను చూడడానికి రైతన్నలు భారీగా తరలివచ్చారు. ఈ రాతిదూల లాగుడు పోటీల్లో రెండో విజేతగా వైఎస్సార్ జిల్లా పెద్దముడియం, నంద్యాల జిల్లా తుమ్మలూరు గ్రామానికి చెందిన సుదీత్‌కుమార్‌రెడ్డి,పల్లవి వృషభాలు 3449అడుగులు లాగాయి. మూడవ విజేతగా నంద్యాల జిల్లా క్రాంతినగర్,కర్నూలు జిల్లా కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆర్‌కె రెడ్డి,శివరాముడు వృషభాలు 3371అడుగులు లాగాయి. నాల్గో విజేతగా నంద్యాల జిల్లా ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన బిరం బుల్స్ 3335 అడుగులు లాగాయి. ఐదో విజేతగా కర్నూలు జిల్లా పెద్దనెల్లుటూరు గ్రామానికి చెందిన సుంకన్న వృషభాలు 3122అడుగులు లాగాయి. మొదటి విజేతకు ముల్లా ఖాదర్ భాషా రూ.50వేలు,రెండో విజేతకు రూ.40వేలు గ్రామ సర్పంచ్ పి శేఖమ్మ,తిక్కయ్య,మూడో విజేతకు రూ.30వేలను పెద్ద మస్తాన్,రమేష్,బడే సాహెబ్,నాల్గో విజేతకు రూ.20వేలు పత్తికొండ మస్తాన్,ఐదో విజేతకు రూ.10వేలు వైస్ సర్పంచ్ మాదన్నలు అందించారు. ఈ పోటీలను తిలకించడానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు,ప్రజలు తరలివచ్చారు.


బండలాగుడు పోటీలు ప్రారంబిస్తున్న జడ్‌పిటిసి కిట్టు

## శివభక్తులకు ఉచిత వైద్యశిబిరం

**ఆత్మకూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** ఎంతో దూరం నుండి కాలినడకన శ్రీశైలం వెళుతున్న భక్తుల కోసం కరివేన ఎస్.ఆర్.బి.సి. ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని కరివేన గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ ప్రారంభించారు. ఎం.ఎల్.హెచ్.పి. ఉమాదేవి, ఎ.ఎన్.ఎం. శారద భక్తులను పరీక్షించి వారికి కావలసిన మందులను అందజేశారు.

## నెహ్రూ యువ కేంద్రంలో ముగిసిన శిక్షణలు



**వెలుగోడు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** స్తానిక జూనియర్ కళాశాలలో గత మూడు రోజులుగా నెహ్రూ యువ కేంద్రంలో జరుగుతున్న లీడర్‌షిప్ శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సంధర్భంగా ఎన్.వై.కె.జిల్లా ఆఫీసర్ రాహూల్‌రెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు మూడు రోజులు పాటు యూత్ లీడర్ సిప్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వడం జరిగిందనిఅనేక అంశాలపైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు.శిక్షణ పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం తరుపున వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలోకేంద్ర ప్రభుత్వ వాలెంటర్ సురేష్‌కుమార్, రవికిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడోద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** సిడబ్లు ్యసి గోడౌన్ హామాలిలకు ప్రభుత్వం అండదం డలుగా ఉంటుందని సమస్యల పరిష్కరానికి తమవంతుగా కృషిచేస్తామని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సిడబ్ల్యుసి గోడౌన్‌లో పనిచేసే హామాలిలకు వ్యాగన్ స్టోర్ వచ్చే వెలుసుబాటు ఉండదని ఈమధ్య కాలంలో ప్రైవేట్ గోడౌన్లలో నిలిపే ప్రక్రియ మొదలుపెట్టిందని సిడబ్ల్యుసి గోడౌన్ రాకపోవడంతో హామాలీలు ఇబ్బందులు పడేపరిస్థితిపై నంద్యాల ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తు తెలిపారు. అందుకు స్పందించిన ఆయన పై అధికారులతో మాట్లాడి చర్చించడం జరిగిందని యధావిధంగా అమలుచేయడంలో విజయం సాధించామని తెలిపారు. మొదటి వ్యాగన్ కూడ సిడబ్లు ్యసి వారి అవకాశం కల్పించాలని ముఖ్యంగా జోవర్ వైజ్ అవకాశం ఇవ్వడంతో పాటు రైస్ కూడ అవకాశం కల్పించాలని అడిగారు. విజయవాడ సౌత్ సెంట్రల్‌జోన్ వెళ్లినప్పుడు అధికారులతో మాట్లాడతానని మాట ఇచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న 120 కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచా ్చరు.

## జాతీయ లోకాదలత్‌లో 83 కేసులు పరిష్కారం

**ఆత్మకూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** జాతీయ లోకాదలత్‌లో 83 కేసులు పరిష్కారం అయినట్లుగా సీనియర్ సివిల్ జడ్జి వి.వెంకటేశ్వర్‌రావు, జూనియర్ సివిల్ జడ్జి.రఘునాథ్ తెలిపారు. శనివారం స్తానిక కోర్టు ఆవరణంలో జరిగిన లోకాదలత్‌లో క్రిమినల్ కేసులు 24, సివిల్ కేసులు4, 53 సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు క్రిమినల్ కేసులు, యూనియన్ బ్యాంక్ కేసులు 4 పరిష్కారం అయినట్లు తెలిపారు.

## శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



**దేవనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామిని శనివారం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి,ఆయన కుమారుడు భీమిరెడ్డిలు దర్శించుకున్నారు. దర్శనం కోసం వచ్చిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి పురోహితులచే ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే శివాలయం నందు కూడా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి స్వామి వారి చిత్రపటం,తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా కూడా కౌలుట్ల చెన్నకేశవ స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సురేష్,పూజారులు రాజశేఖర్,కబడ్డీ కోచ్ దరిగౌడ్,ఎర్రబాడు బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి



**కొత్తపల్లి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎం.ఆర్.పి.ఎస్.నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ధర్నాలో ఎమ్మెర్పీఎస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సంపంగి మద్దిలేటి, ఎం.ఎస్.పి.అధ్యక్షులు నాగన్న, ఎమ్మెస్ఎఫ్ అధ్యక్షులు బంగారం మాట్లాడుతు ఈ నెల 13వ తేదీన హైదరాబాద్, విజయవాడ,జాతీయ రహదారుల ధిగ్బంధం విజయవంతం చేయాలన్నారు. విజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 9 ఏళ్ళు అయిన మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. 13న హుదరాభాద్‌కు ప్రధాని మోడీ వస్తున్న సంధర్భంగా మాదిగల ఆవేదనను వినిపిస్తామని కావున మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉలఅపెషు, జగదీష్, వెంకటరమణ, అ్న, లింగన్న, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి మైనార్టీ పాఠశాలల్లో అరబిక్ టీచర్‌ను నియమించాలి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కస్తూరిబా బాలికల మైనార్టీ విద్యాలయాల్లో అవుట్‌సోర్సి ంగ్ పద్దతుల్లో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందిం చేందుకు అవుట్‌సోర్సి ంగ్ పద్దతిలో అరబిక్ టీచర్లను నియమించాలని ఎపీ ఉరూ ్ద టీచర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అ ధ్యక్షురాలు షమీమ్‌బాను కోరారు. శని వారం కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ గతంలో అరబిక్ టీచర్లు ఉండేవా రని కోవిడ్-19 తరువాత ఆ పోస్టును పూరించకపోవడం శోచనీయం అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కస్తూరిబా విద్యాలయాల్లో అరబిక్ టీచర్‌ను నియమించేందుకు సమగ్ర శిక్షఅభియాన్ అధి కారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 బడ్జెట్ ప్రణాళికలో అరబిక్ టీచర్స్ కొరకు బడ్జెట్ కేటాయించేందుకు జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులకు సిఫారసు చేయాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు ఎండి ఖాసీం, నజీర్ అహమ్మద్, ఫర్వీన్‌బాను పాల్గొన్నారు.

## నేషనల్ లోకాదలత్‌లో 188 కేసులు పరిష్కారం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** నేషనల్ లోకాదలత్‌లో 188 కేసులు, రూ.31,10,487లు పరిష్కారం అయినట్లుగా సీనియర్ సివిల్ జడ్జి పి.దివాకర్, జూనియర్ సివిల్ జడ్జి పి.తిరుమలరావు తెలిపారు. శనివారం కోర్టు ఆవరణంలో జరిగిన నేషనల్ లోకాదలత్‌లో ఓఎస్(డబ్బు) 8,ఈపి 2, ఎం.సి.6, సి.సి.50, ఎస్.టి.సి.43, సిసిఎడియం 55, బ్యాంక్ కేసులు 10, బి.ఎస్.ఎన్.ఎల్ 14, మొత్తం 188 కేసులు పూర్తి అయినట్లుగా వారు తెలిపారు. అంతకు ముందు జాతీ లోకాదలత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ ఆర్.సి.డాక్యుమెంట్లు తెచ్చి మీ వాహనాలను తీసుకెళ్ళండి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో మరియు ఇటీవల కాలంలో అనుమానాస్పదంగా దొరికిన ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు పోలీసు స్టేషన్‌లో ఉన్నాయని వాటికి సంభధించిన ఒరిజినల్ ఆర్.సి. ఇతర డాక్యుమెంట్స్ తెచ్చి వాహనాలు తీసుకొని పోవచ్చునని ఎస్సై ఎన్.వి.రమణ తెలిపారు. ఈ సంధర్భంగా వారు మీడియాతో మాట్లాడుతు అనుమానాస్పదంగా దొరికిన 29 మోటారు వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లకు సంభధించి ఎవరు రాకపోవడంతో వాటిని వేరువేరు క్రైం నెంబర్ల కింద కేసుల నమోదు చేశామన్నారు. వాహనాలు పోగొట్టుకున్నవారు వచ్చి డాక్యుమెంట్లు చూపిస్తే ఎవరి వాహనాలను వారికి సి.ఐ.ఎస్సై ల సమక్షంలో అప్పగించడం జరుగుతుందన్నారు.

## నంద్యాల టిడిపి బిసిసెల్ అధ్యక్షులు అకస్మిక మృతి



**నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గత మూడు దశాబ్దాల కాలంలో టిడిపి పార్టీకి ఎనలేని సేవలు చేస్తు టిడిపి బిసిసెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్న కొండబోయిన శ్రీనివాసులు శనివారం అకస్మికంగా మృతిచెందారు. టెక్కె ప్రాంతానికి చెందిన శ్రీనివాసులును హనుమాన్ శ్రీనుగా గుర్తింపు పొందారు. గత కొన్ని సంవత ్సరాలుగా టిడిపి పార్టీలో కొనసాగుతూ పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తు పార్టీకి అనేక సేవలు చేశారు. వీరి మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరు నగర సంఘానికి విశేష కృషిచేశారని వీరి సేవలు మరువలేమని అధ్యక్షులు శివయ్య పేర్కొన్నారు.

## మహానంది బ్రహ్మోత్సవాలకు ఎస్పీకి ఈఓ అహ్వానం



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఈనెల 16 నుంచి 21 వరకు జరగనున్న శ్రీకామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మహానంది దేవస్థానం టెంపుల్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అహ్వానం అందించారు. శనివారం ఈఓ జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయానికి చేరుకొని మర్యాదపూర్వకంగా ఆహ్వానపత్రికను అందించారు. ఆయనతో దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, పూజారులున్నారు. స్వామివారి ప్రసాదాన్ని ఎస్పీకి అందిచారు.

## జేఈఈ ఫలితాల్లో రావూస్ విజయ దుందుభి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** 2023 జేఈఈ ఫలితాల్లో నంద్యాల రావూస్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి ఫలితాలు సాధించారని చైర్మన్ ఎఎంవి అప్పారావు తెలిపారు. శనివారం కళాశాల అవరణలో మాట్లాడుతూ ఎన్‌టిఎ ప్రకటించిన ఫలితాల్లో నలుగురికి నీట్ సీట్లు వచ్చాయని మరో 19 ప్రైవేట్ యూనివర్శిటిల్లో జాతీయస్థాయి ఫలితాలు సాదించారు. వారిలో ఆర్ సాయిశ్రీ 92.65 శాతం, ఆక్షిత లక్ష్మీ 89.69 శాతం, అయేషా 88.86 శాతం, అజైయ్‌రెడ్డి 87.41 శాతంతో పాటు 80 శాతం పర్సంటెజ్ 7 మంది, 70 శాతం పర్సంటెజీపైన 18 మంది విద్యార్థులు విజయం సాధించారు. నంద్యాల చరిత్రలో రావూస్ విద్యార్థి సాజిద్ 99.75 శాతం సాధించి అల్‌టైం రికార్డు సాధించారని పేర్కొన్నారు. కష్టపడి చదవడం విద్యార్థుల పని అయితే చదివించడం మా కళాశాల అధ్యాపకులదని ప్రతివిద్యార్థిని విద్యార్థులకు ప్రతే ్యక శిక్షన తరగతులు ఇప్పించడంలో ఈ విజయం సాధించామని తెలిపారు. అధ్యాపకులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జేఈఈ అధ్యాపకులు రఘురాముడు, శ్రీమన్‌నారాయణ రోషన్, జమీల్, సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుంకయ్య, జగదీశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని సమర్పణ దినోత్సవ్‌గా జరుపుకోవడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి అన్నారు. శనివారం జిల్లా బిజెపి కార్యాలయంలో పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని బిజెపి జిల్లా అధ్యక్షులు రామ స్వామి అధ్యక్షతన జరుపుకొని నివాళ్లు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందర్నీ ఏకాత్మత మానవవాదం ప్రవచించిన మహనీయుడు, అంత్యోదయకు అద్యుడు, జాతీయవాదానికి నిర్దేశకుడు అని అన్నారు. ఆనాటి భారతీయ జనసంఘ్ పార్టీ నేటి బిజెపి వ్యవస్థాపకులు ఒక్కరైన పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ జనసంఘ్‌పార్టీకి రెండవ అధ్యక్షుడుగా వ్యవహారించడం జరిగిందన్నారు. పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ గారిని ఏవరో హత్యచేసి రైలు పట్టాలపై వేయడం జరిగిందని ఆయన అనుమానస్పంద మృతికి ఇంతవరకు కేసు చేధించలేకపోయిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుకర్, జాతీయ ఓబిసి మోర్చా కార్యదర్శి డా.పార్థసారథి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాళింగ నరసింహ వర్మ, అంబిలి కాశీవిశ్వనాథ్, సావిత్రి, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, సుధాకర్, హవిలను బాబు నాయకులు కటిక ప్రసాద్, శ్రీనివాసాచారి, రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం ఆలయం వద్ద చలువ పందిళ్ళు



**కొత్తపల్లి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కారించుకొని సప్తనదుల సంగమేశ్వరంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం భారీగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లుగా ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. వేసి కాలం ప్రారంభం కావడం వలన నీటికి ఇబ్బంది 8 ట్యాంకులు, కొళాయిలు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా ఈ సౌకర్యం కల్పిస్తున్నామని, మృగశిర కార్తీ వరకు ఉంటుందన్నారు.

## బాస్కెట్ బాల్ బీమ్ స్లోప్‌లో తేడా రావడంతో ఇంజనీరింగ్ అధికారులు తొలగింపు

**పగిడ్యాల, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వ క్రీడలను ప్రోత్సహించేందుకు శ్రీకారం చుటి ంది. బాస్కెట్‌బాల్ క్యాంటీలివర్ బీమ్ స్లోప్ నిర్మాణంలో తేడా రావడంతో తనిఖీ చేసిన ఇంజనీరింగ్ అధికారులు వారి సమక్షంలో తొలగించి పున:నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వం పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం లోని బాలికలలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించేందుకు 2018లో రూ. 50లక్షలతో బాస్కెట్‌బాల్ కోర్టు, 200 మీటర్ల రన్‌వే, వాలీబాల్ కోర్టు, ఖో-ఖో కోర్టు, కబడీ కోర్టు నిర్మాణాలకు నిధులు మంజూరు కావడం జరిగింది. అయితే 2019లో పనులు ప్రారంభమైఅర్థాంతరంగా నిలిచిపోయాయి. మరలా 2022లో పనులు ప్రారంభము నేపథ్యంలో బాస్కెట్‌బాల్ కోర్టు నిర్మాణం చేపట్టారు. అయితే బాస్కెట్‌బాల్ క్యాంటీలివర్ బీమ్ స్లోప్‌లో తేడారావడంతో ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి తొలగించారు. ఇంజరీంగ్ అధికారుల పర్యవేక్షణలో క్యాంటీలివర్ బీమ్‌ను పున: నిర్మాణం చేపట్టారు. నిర్మాణంలో ఏలాంటి తేడారాకుండా ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణం కొనసాగడం గమనార్హం.

## బిజెపి పార్టీకి పటిష్టమైన పునాదులు వేసిన పండిట్ దీన్‌దయాల్

:- బిజెపి పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి పార్టీని నిలబెట్టినటువంటి మహోన్నతమైన వ్యక్తి పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం పండిట్ దీన్‌దయాల్ వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కేవలం రెండు లోక్‌సభ స్థానాలతో మొదలుపెట్టి నేడు 18రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలో ఉందన్నారు. ప్రపంచ రాజకీయ పార్టీలలో అత్యధిక పార్టీ కార్యకర్తల సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి పార్టీ ఉందని అన్నారు. కేంద్రంలో ఇప్పటికే రెండుమార్లు బిజెపి ప్రభుత్వం ఉందని ముచ్చటగా మూడోసారి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ అత్యధిక ఎంపి స్థానాలు గెలుచుకుని మరొకసారి అధికారం ఏర్పాటు చేసుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కర్నూలు మండల అధ్యక్షుడు బెస్త వీరన్న,మండల ప్రధాన కార్యదర్శి సద్దల మధుకిషోర్,బోపన్న,మధు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి



**ఆస్పరి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సుందరయ్య భవనంలో వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్,హాస్పిటల్‌లో పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కనీసం ప్రజల కోసం నిలబడి మాట్లాడే నాయకుడు లేడన్నారు. శాసనమండలిలో ప్రజాసమస్యల కోసం అదేవిధంగా నిరుద్యోగుల కోసం మాట్లాడాలంటే ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకంగా పోరాటం చేయాలంటే పోతుల నాగరాజుకు ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. నాగరాజు ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాసమస్యలపై పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కనీసం ప్రజల కోసం నిలబడి మాట్లాడే నాయకుడు కరువయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి,ప్రజాసంఘాల నాయకులు రాము,రవి,వీరభద్ర,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా



**హాలహర్వి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ విజయ్‌కుమార్‌లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని గూళ్యం,జి హోసల్లి గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్బంగా గూళ్యం గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవం సందర్బంగా ఇరువర్గాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన గూళ్యం గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవ ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్దలతో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని గూళ్యం గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా కర్ణాటక మద్యం,నాటుసారా,పేకాట తదితర చట్టవిరుద్దమైన పనులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్యవివాహాలపైన ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండ వాహనాలకు ఈచలానా పెండింగ్ అమౌంట్ చెల్లించి రశీదు పొందాలన్నారు. ఈచలానా చెల్లించని వారి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయనవెంట ఏఎస్ఐ ఇంద్రుడు,హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్య,పణిరాజు,పోలీసులు గోవర్ధన్,అయ్యాస్వామి పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం

**దేవనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజాసమస్యలను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆరోపించారు. శనివారం గుడ్‌మార్నింగ్ జనసేన కార్యక్రమంలో భాగంగా దేవనకొండలోని బిసి కాలనీ,రజక కాలనీలలో పర్యటించి కాలనీవాసుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసినా పాలకులు కాని,అధికారులు కాని పట్టించుకోని పాపాన పోలేదని విమర్శించారు. దేవనకొండ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో సిసిరోడ్లు, కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి కాలనీలో సిసిరోడ్లు,డ్రైనేజీలు వేసేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులకు 3నెలలకు ఒకసారి జీతాలు అందుతున్నాయని అలాకాకుండ నెలనెలా జీతాలు వచ్చేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బడేసాహెబ్,జగదీష్,చంటి,నాగరాజు,రఫీ,దయ,తేజ పాల్గొన్నారు.

# గుర్తుకొస్తున్నాయి..

**- పూర్వ విద్యార్థుల కలయికతో సందడిగా మారిన పెండేకల్లు ఆర్ఎస్ పాఠశాల - మధురాస్మృతులను నెమరు వేసుకున్న ఓల్డ్ స్టూడెంట్స్ - పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన ప్రస్తుత హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావు**

**తుగ్గలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 40-50ఏళ్ల క్రితం చదివి వివిధ ప్రాంతాలలో వివిధ హోదాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 50ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో ఆనందంగా గడిపారు. శనివారం ఆ పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని ఆ పాఠశాల పూర్వ విద్యార్థి స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కారం భాస్కర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, రామకొండ వెంకటేశ్వర్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైకేల్‌బాబుల ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అపూర్వ విద్యార్థి, హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావుతో పాటు వారికి విద్యను అందించిన ఉపాధ్యాయులు సుంకిరెడ్డి, తిప్పన్న, హుస్సేన్ పీరాలు ముఖ్యఅతిథులుగా పాల్గొని నాటి ఉపాధ్యాయులతో కలిసి ఓల్డ్ స్టూడెంట్స్ మధురాస్మృతులను నెమరువేసుకున్నారు. మొదటగా పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వళన, ప్రార్థన గీతంచే ప్రారంభించారు. అలాగే తమను వదిలి శాశ్వతంగా



వెళ్లిపోయిన తోటి సహ విద్యార్థులు, ఉపాధ్యాయులకు మౌన శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తాము ఆడిపాడిన, పాఠాలు నేర్చుకున్న బడిని తనివితీరా చూసి ఆనందంగా గడిపారు. తదనంతరం ఉపాధ్యాయులు సుంకిరెడ్డి, తిప్పన్న, హుస్సేన్ పీరాలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనందంగా జీవనాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో తన పూర్వపు విద్యార్థులతో కలిసి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పెండేకల్లు ఆర్ఎస్ పాఠశాలలో చదివిన తమ స్నేహితులు మంచి హోదాల్లో ఉండటం కొందరు స్వయంగా ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో ఉండటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నేటి పిల్లలు ఉపాధ్యాయులు చెప్పిన బోధన ఆలకించి సన్మార్గంలో నడిచినప్పుడే మరింత ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునని పేర్కొన్నారు. పెండేకల్లు ఆర్ఎస్ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను పాఠశాల అభివృద్ధికి పాల్పడిన పూర్వపు విద్యార్థులకు మొమెంటోను అందచేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మోహన్‌దాస్, తహశీల్దార్ రవి, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ హరికరెడ్డి ఆ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను కాపాడడం మనందరి బాధ్యత - ఎమ్మెల్యే



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గోమాతలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మన ఊరు మనగుడి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గోమాతల కాళ్ళగిట్టెలను ఏర్పాటు చేయడం అనేది చాల అభినందనీయం అన్నారు. మన ఊరు, మనగుడి అర్గనైజేషన్ వారి అధ్వర్యంలో ఆవుల కాళ్ళకు గెట్టెలు కొట్టె కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పట్టణంలో ఆవులు నడవలేక చాల ఇబ్బందులు పడుతున్నాయని వాటిని గుర్తించి ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గోమాతలు రోడ్లపై తిరగకుండా ఏవరైనా ముందుకు గోశాల ఏర్పాటు చేస్తామని తెలిపామన్నారు. ఏవరు ముందుకు రాకపోవడం అనేది కూడ ఖర్చుతో కూడుకున్న పనికావడంతో ఏవరు రాలేదన్నారు. స్థలం చూపిస్తే మేం చేస్తామని అర్గనైజేషన్ సంస్థ ముందుకువచ్చారని తెలిపారు. మున్సిపల్ కమిషనరుతో మాట్లాడి స్థలం చూపిస్తామన్నారు. అలాగే పురాత దేవాలయాలను రక్షిస్తు వాటిని శుభ్రం చేస్తు మంచి దైవకార్యక్రమాలు చేస్తున్న వీరందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఫ్యాన్‌కు స్పీడ్ తగ్గింది...సైకిల్‌కు జోరు పెరిగింది

**-వైసీపీ ప్రభుత్వం గద్దెదిగేరోజు త్వరలోనే ఉంది**



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గత మూడున్నర సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలపై పెనుభారం మోపీ పావులా ఇచ్చి రూపాయ గుంజుకుంటూ ఉద్యోగస్థులకు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురిచేసిన ఈ వైసీపీ ప్రభుత్వం గద్దె దిగేరోజు దగ్గరలో ఉందని టిడిపి నాయకులు మహానంది దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ కంచర్ల సురేష్‌రెడ్డి, టిడిపి నాయకులు పిట్టం రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, బుగ్గరాముడులు పేర్కొన్నారు. టిడిపి అదిష్టానం పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన సూచనల మేరకు బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామంలో శనివారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేస్తు డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు, బస్సు చార్జీలు, గ్రామాల్లో తాగునీటి వసతి, రోడ్లు, డ్రైనేజితో పాటు మౌలిక వసతులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో అన్ని అసౌకర్యాలతో పైన పటారం, లోన లొటారం అన్న విధంగా పట్టాలు మాత్రమే ఇచ్చి స్థలాలు చూపించకపోవడం, భవనాలు నిర్మించకపోవడం విశేషం. ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై విసుగుచెందారని రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని ఎన్నుకునేందుకు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురుచుస్తున్నారన్నారు. కార్య క్రమంలో ఉప సర్పంచులు శ్రీనివాసులు, లింగారెడ్డి, టిడిపి నాయకులు బండి శ్రీనివాసులు, పెమ్మా లక్ష్మయ్య, శివయ్య, నెమిలయ్య, తిరుపాలు, సిద్దయ్య, జాకీర్, పాల సుబ్బారెడ్డి, బండి మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి గంగారావును సన్మానించిన ఎమ్మెల్యే



**తుగ్గలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ హాజరై ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, ప్రస్తుత హైకోర్టు జడ్జి గంగారావును ఆత్మీయంగా పలకరించి ఆయనకు పూలబొకేను అందచేసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థ నిర్వీర్యం దిశగా....

**- 50 వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీ - మూడుసంవత్సరాల్లో ఒక్క డిఎస్సీ లేదు -న్యాయవాదుల అరోపణ**



**నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం దిశగా కొనసాగుతుందని విద్యా వ్యవస్థలో ప్రథమస్థాయి లో ఉండాల్సిన రాష్ట్రం పదవ స్థానంలో విద్యాప్రమాణాలు పడిపోయాయని అసర్ నివేదిక బయటపెట్టడం జరిగిందని ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, బాలస్వామిలు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థుల డ్రాప్‌అవుట్ శాతం పెరిగిపోయిందన్నారు. గత ఏడాది పదవతరగతి పరీక్ష ఫలితాలు కేవలం 64.02 శాతం మాత్రమే వచ్చిందన్నారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల చేత మద్యంషాపుల వద్ద ఉంచి మద్యాన్ని అందించిన చరిత్ర ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రతియేట డిఎస్సీ జరుపుతామని హామి ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా ఒక్క డిఎస్సీ జరపకపోవడం విశేషమన్నారు. రాష్ట్రంలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను చదువు చెప్పనివ్వకుండా యాప్‌ల పేరుతో మరుగుదొడ్ల ఫోటోలు తీయించడం వంటి కార్యక్రమాలు చేయడం దారుణమన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌ను ఎగ్గొట్టి అమ్మఒడి పేరుతో ఆ నిధులను మల్లిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 4 సంవత్సరాల పాలనలో ఒక ఏడాది అమ్మఒడి పథకం ఎగ్గొటి రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.13వేలకు కుదించారని అరోపించారు. టిడిపి హయాంలో రూ.4,520 మంది విద్యార్థులకు విదేశీ విద్యకు పంపిస్తే ప్రస్తుత సిఎం కేవలం వందల సంఖ్యలో పంపడం దారుణమన్నారు. ఎన్నికల దగ్గరపడుతున్నాయి కాబట్టి ప్రజల మోసగించేందుకు ఉచిత పథకాలు, ఉద్యోగ ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ సరైన సమయానికి జీతాలు ఇవ్వకుండా వేదిస్తున్నారని వాపోయారు. సమావేశంలో న్యాయవాదులు, పాల్గొన్నారు.

## స్టార్‌డెయిరీ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో - మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** స్టార్ డెయిరీ ఉత్పత్తులు ప్రజలందరికి ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తెస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో స్టార్ డెయిరీ ఉత్పత్తులైన పాలు, పెరుగు, విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేవిధంగా ఈ ఉత్పత్తులను ప్రారంభించామని ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో పాలు, పెరుగును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు పలు ప్రాంతాల్లో కూడ ఈ విక్రయ కేంద్రాలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అందుకు అనుగుణంగా ఈ డెయిరీని రోజు రోజుకు అభివృద్ధి సాధించేందుకు రైతులు, పాల విక్రయదారుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోజిరెడ్డి, జయచంద్రారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి గంగారావుకు ఘనస్వాగతం



**తుగ్గలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామానికి విచ్చేసిన ప్రస్తుత హైకోర్టు జడ్జి గంగారావును ఆ గ్రామ సర్పంచ్ హారికరెడ్డి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డిలు శనివారం ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరయ్యారు. తదనంతరం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత హైకోర్టు జడ్జి గంగారావుకు సర్పంచ్ హారికరెడ్డి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డిలు పూలబొకేను అందచేసి శాలువాతో సన్మానించి సత్కరించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి క్రికెట్ టోర్నమెంట్ విజేత చాలెంజ్ టీం



**పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** వీరబ్రహ్మేంద్ర స్వామి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా చాలెంజ్ టీం నిలిచింది. పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు శనివారం శ్రీరామ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ నీలకంఠ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం సందర్భంగా వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ టోర్నమెంట్‌లు జరుపుతామని తదనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జరిగిన క్రికెట్ టోర్నమెంట్ మొదటి నుంచి ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగాయన్నారు. మొదటి విజేతగా చాలెంజ్ టీం నిలవగా, ద్వితీయ బహుమతి జోసెఫ్ టీం, తృతీయ బహుమతిగా సింగపురం టీంలు గెలుచుకున్నాయని వీరందరికి ట్రోఫీలు ప్రధానం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాలెంజ్ టీం కోచ్ స్మైలీ ఆర్ ఎస్ పి జోసెఫ్ టీం కోచ్ సతీష్, సింగపురం టీం కోచ్ పరమేష్ తదితరులు పాల్గొననా ్నరు.

## దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి బెస్త రఘు బాధితుడు...



**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి, 11, ప్రభాతవార్త :-** కల్లూరు అర్బన్ పరిధిలోని సాయినాథ్ నగర్‌లో వందన బేకరీ కొనసాగిస్తున్న తనపై కొందరు వ్యక్తులు జె.కె చలపతి శ్రీనివాసులు జె.నరేంద్ర బాబులు దారికాచి రోజువారి పనుల నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి చెన్నమ్మ సర్కిల్ ప్రాంతానికి వెళుతున్న నేపథ్యంలో రామాలయం వద్ద తన కళ్ళలో కారం చల్లి బ్లేడ్ లతో కోసి ఇనుపరాడ్డుతో దాడిచేసి తీవ్రస్థాయిలో గాయాలకు గురయ్యేలా దాడి చేయడం జరిగిందని ఈ ఘటన పై కర్నూలు నాల్గోవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా స్థానిక ఎస్సై తమను నిర్లక్ష్యంగా చేస్తున్నట్లు మీడియా ద్వారా ప్రజలకు జిల్లా అధికారులకు వివరించడం జరిగిందని దీంతో స్టేషన్లో గత జనవరి 31వ తేదిన స్పందించి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కానీ నేటి వరకు ముద్దాయిలపై చర్యలు తీయనుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని బాధితుడు బెస్త రఘు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 31వ తేదిన కేసు నమోదు చేసిన పోలీసులు ముద్దాయిల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాడికి పాల్పడిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దాడి జరిగిన నేపథ్యంలో వెన్నుముకకు గాయం కావడం బ్లేడ్ లతో కోసిన గాయాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తనను స్టేషన్ చుట్టూ తిప్పడం సబబు కాదన్నారు. అనంతరం ప్రత్యేక్ష సాక్షి పై శ్రీలత మాట్లాడుతూ అక్కడి రామాలయంలో పూజ ముగించుకోని బయటికి వచ్చిన సందర్భంగా బాధితుడిపై జెకె చలపతి శ్రీనివాసులు జె.నరేంద్ర బాబులు దాడి చేస్తుండడం చూసినట్లు చెప్పారు. ఆ సమయంలో చుట్టూ పక్కల వారు కూడా ఘటనా స్థలనికి రావడంతో వారు అక్కడి నుండి పరారైనట్లు ఆమె తెలిపారు. వారి నుండి నాకు ప్రాణహాని ఉంది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ ఘటనపై చొరవ చూపి తనపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరారు. లేనిపక్షంలో లోకాయుక్త మానవ హక్కుల సంఘంను ఆశ్రయిస్తానని ఆయన తెలిపారు.

**సిఐ శంకరయ్య వివరణ :-** దాడి చేసిన వారు ఎవరైనా విచిరణలో బహిర్గతమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి11, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది. ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయూరారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ వాహనాల దారి మళ్లింపు - జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 11 నుంచి 21వ తేది వరకు భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు, విఐపిలు దైవదర్శనానికి తరలివస్తారని దీంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడకుండా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈనెల 17 నుంచి 19 వరకు విజయవాడకు వెళ్లాల్సిన భారీ వాహనాల రాకపోకలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా కర్నూలు పట్టణంలోని చెక్‌పోస్టు నుంచి ఆత్మకూరు, దోర్నాల మీదుగా రాకపోకలు నిలిపివేయడం జరిగిందన్నారు. కావునా వాహనదారులు ఈవిషయాన్ని గమనించి లారీలు, బారీ గూడ్స్ వాహనాలు ఈనెల 17 నుంచి 19వరకు కర్నూలు పట్టణంలోని నంద్యాల చెక్‌పోస్టు నుంచి నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం మీదుగా విజయవాడకు చేరుకోవాల్సిందిగా ఎస్పీ వాహనదారులకు సూచించారు.

## అనుమానస్పద మృతి ముగ్గురు నిందితులు అరెస్టు



**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి, 11, ప్రభాతవార్త :-** కర్నూలు నల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి సంతోష్ నగర్ ప్రాంతంలో ఫిబ్రవరి3వ తేదిన మృతి చెందిన శ్రీరాములు (41)అనే వ్యక్తి కేసులో అనుమానస్పదంగా కేసు నమోదు చేయడం జరిగింది. అయితే ఈ కేసులో మృతుడి సోదరుడు వడ్డే శ్రీనివాసులు అనే వ్యక్తి శ్రీరాములుల మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జరిపిన విచారణలో జనవరి 31వ తేదిన సంతోష్ నగర్ కు చెందిన దాదేపోగు శివ కృష్ణ అనే వ్యక్తితో మద్యం సేవిస్తూ తగాదా పడ్డారు. ఈ ఘటనలో శివ మరో ఇద్దరు వ్యక్తులు లేబర్ కాలనికి చెందిన బండ అరవింద్ అకేపోగు అనిల్ లు కలిసి మూకుమ్మడిగా శ్రీరాములు పై దాడికి పాల్పడ్డారు. దీంతో శ్రీరాములు చికిత్స పొందుతూ ఫిబ్రవరి3వ తేదిన మృతి చెందినట్లు తెలిపారు. ఈ కేసులో శ్రీరాములు హత్యకు కారకులైన ముద్దాయాలను గుర్తించి వారిని అరెస్ చేసి కేసు నమోదు చేయడంతో పాటు రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకరయ్య నాల్గవ పట్టణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.50వేలు విరాళం



**్లబనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి ముంబాయి నగరానికి చెందిన జె.హనుమంతు రూ.50001ల విరాళాన్ని శనివారం ఆలయం వద్ద అర్చకులకు అందజేశారు. శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు తమ వంతుగా విరాళం అందజేసినట్లు దాత దంపతులు తెలిపారు. అర్చకులు, ఆలయ సిబ్బంది దాత దంపతులను ఆలయం తరుపున తగిన విధంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు కుటుంబాలకు పెళ్లికానుకలు అందజేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



పెళ్లికానుకలను అందజేస్తున్న మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి

**్లబనగానపల్లెరూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని రెండు గ్రామాలకు చెందిన పేద కుటుంబాల యువతుల వివాహాలకు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పెళ్లికానుకలను శనివారం తమ కార్యాలయం వద్ద అందజేశారు. మండలంలోని పసుపల గ్రామానికి చెందిన బి.తిమ్మనాయుడు కుమార్తె అలాగే కాలేనాయక్ తండాకు చెందిన మేనవత్ శంకర్‌నాయక్ కుమార్తెల వివాహ సందర్భంగా వారి కుటుంబాలకు పెళ్లికానుకలను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అందజేసి వారికి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ వారం రోజుల నుంచి నియోజకవర్గ పరిధిలో గల పేద యువతుల వివాహాలకు తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, కీ.శే. బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఈ పెళ్లికానుకలను అందజేస్తున్నట్లు, పెళ్లి కుమార్తెలకు మాత్రమే ఈ పెళ్లికానుకలు అందజేస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం

**పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పట్టణంలోని తేరుబజార్ నందు వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఈ శ్యామ్‌కుమార్, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌లు వేర్వేరుగా ఆలయాన్ని సందర్శించి వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఇంచార్జ్ కెఈ శ్యామ్ కుమార్ పూజ అనంతరం ర్యాలీతో తెదేపా కార్యాలయానికి చేరుకున్నాడు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అత్యధిక జనసంద్రోహం మద్య కురువల గురవయ్యల నృత్యాలు భాజా భజంత్రీలతో పట్టణంలోని కొండగిరిలో ఉన్న కెపి బ్రహ్మయ్య ఇంటికి చేరుకుని అక్కడ కాసేపు కురువల సమస్యలపై వినతులను స్వీకరించి తదనంతరం ఆయన వెళ్లారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి రథానికి టెంకాయ కొట్టి రథాన్ని ప్రారంభించారు. రథం ముగింపు వరకు సిఐ మురళీమోహన్, ఎస్ఐ గోపాల్‌లు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సివిల్ జడ్జి దివ్య, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎస్ రామచంద్రరెడ్డి, సర్పంచ్ కొమ్ముదీపిక తదితరులున్నారు.